మనం
విశాఖపట్నం
అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం
మంగళవారం | 29 | అక్టోబర్ | 2024 పేజీలు: 9

# దేశ అభివృద్ధికి విద్యార్థులే కీలకం

**ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ఫ్యూచర్ ఆన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ శ్రీభరత్**

**విద్యార్థుల్లోని సృజనాత్మకతను ప్రోత్సహించడానికి, వారు కొత్త ఆవిష్కరణలు సృష్టించేందుకు ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయి ఎంపీ శ్రీభరత్**

**ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు**




మధురవాడ అక్టోబర్ 28మనం న్యూస్ : కొమ్మాది రిక్షా కాలనీ సమీపంలో ఉన్న డా బి.ఆర్ . అంబేద్కర్ గురుకులం సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ సిఓఇ నందు జోనల్ లెవెల్ ఫ్యూచరాన్- 24’- జోన్ -సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు . ఈ కార్యక్రమం ఈ నెల 28,29 తేదీలలో రెండు రోజుల పాటు జరుగుతుందన్నారు. ఉమ్మడి ఉత్తరాంధ్ర మూడు జిల్లాలనుండి దాదాపు 33 పాఠశాలలకు చెందిన 150 మంది ..మిగతా 2లో

## తాగునీటి సరఫరాలో నిత్యం నాణ్యతా పరీక్షలు నిర్వహించండి

**జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్**

9



## రూ. 30 లక్షల జడ్పీ నిధులతో తాగునీటి సమస్యకు చెక్

**పెద్దాపుట్టులో బోర్ వెల్ పనులు ప్రారంభించిన జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర**



ముంచంగిపుట్టు అక్టోబర్ 28 (మనం న్యూస్) : త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న గిరి గ్రామాలకు త్రాగునీరు కల్పనకు తన వంతు కృషి చేయడం జరిగిందని విశాఖ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు.

ముంచంగిపుట్టు మండలం పరిధిలోని పలు గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యకు జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర పరిష్కారం చూపారు. జెడ్పి నిధులతో 23 గ్రామాలకు చేతి పంపులను మంజూరు చేశారు. సుమారు రూ.29,90,000 లతో నిర్మాణం కానున్న చేతిపంపు పనులకు జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ మండలంలోని పెద్దపుట్టు గ్రామంలో కొబ్బరికాయ కొట్టి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల సమయంలో ప్రతి గ్రామానికీ వెళ్ళినప్పుడు ఆయా గ్రామస్తులు ముఖ్యంగా తాగునీటి సమస్య మీద ప్రధానంగా ప్రస్తావించారని తాను జడ్పీటిసిగా గెలిస్తే తమ గ్రామాలకు మంచినీటి కోసం చేతిపంపులను వేయించాలని కోరడం జరిగిందన్నారు. ప్రజల వినతి మేరకు ఈరోజు 25 గ్రామాలలో చేతిపంపులు వేసేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ చేతిపంపుల మంజూరు ద్వారా తనను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునే అవకాశం లభించిందని ఆమె పేర్కొన్నారు. తాను ఎన్నికల్లో ఏయే ..మిగతా 2లో



2

## ప్రత్యామ్నాయ పంటలతో గంజాయికి చెక్ పెట్టండి

**జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్**

## నిబంధనల మేరకే బాణసంచా దుకాణాలకు అనుమతి ఇవ్వాలి

**అనుమతి వున్న దుకాణాల్లోనే బాణసంచా విక్రయాలు జరగాలి**

**దీపావళి సందర్భంగా ఏ ఒక్క ఘటన జరగడానికి వీల్లేదు**

**రెవిన్యూ, పోలీసు, అగ్నిమాపక శాఖలు సంయుక్త తనిఖీ తర్వాత లైసెన్సు మంజూరు చేయాలి**

**విజయనగరం జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాలు**

9



# ప్రత్యామ్నాయ పంటలతో గంజాయికి చెక్ పెట్టండి

## జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

విశాఖ ఉమ్మడి జిల్లాల బ్యూరో, అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు అక్టోబరు 28 మనం న్యూస్: గంజాయి నివారణకు రైతులకు ప్రత్యామ్నాయ పంటలను అందించి జిల్లాలో గంజాయికి చెక్ పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎన్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. గంజాయి సాగు వలన సమాజానికి కలిగే చేటుపై గిరిజనులను చైతన్యవంతం చేయాలని సూచించారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, ఐసిడిఎస్, విద్యాశాఖ, ద్వమా, పోలీస్, డి. ఆర్. డి. ఏ వైద్య ఆరోగ్య శాఖ, అటవీ శాఖ అధికారులతో గంజాయి నిర్మూలన, ప్రత్యామ్నాయ పంటలపై సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గంజాయి నిర్మూలనపై ప్రభుత్వశాఖల వారీగా గ్రామాలలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. గత నెలలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమాలపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల్లో గంజాయి వినియోగంపై కలిగే నష్టాలపై చైతన్య కార్యాక్రమాలు అవగాహనా సదస్సులు నిర్వహించాలని సూచించారు. గంజాయి నిర్మూన బాధ్యత సమాజంలో అందరిపైనా ఉందన్నారు. కళాశాలల్లో అవగాహనా సదస్సులు, డి ఎడిక్షన్ సెంటరుకు ఎంత మంది వచ్చారని సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. అంగన్వాడీ కేంద్రాలు, మహిళా స్వయం సహాయ సంఘాల సమావేశాల్లో గంజాయి సాగు నిర్మూలనపై చర్చించాలని సూచించారు. గంజాయి సాగు వినియోగం, అక్రమ రవాణాపై 9381 123 100 ఫోన్ నంబరుకు ప్రజలు సమాచారం అందించాలని చెప్పారు. గంజాయి సాగు, రవాణాపై సమచారం అందిస్తే నగదు బహుమతి అందిస్తామని ప్రకటించారు.

జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 2241 మంది రైతులకు 400 టన్నుల రాజ్మా విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గంజాయి వినియోగిస్తే జీవితాలు



నాశనం అయిపోతాయని అన్నారు. యువత గంజాయి వినియోగానికి దూరంగా ఉండాలని అన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో 153 గ్రామాల్లో గంజాయి సాగు పై సర్వే చేయడం జరిగిందన్నారు. వివిద ప్రభుత్వ శాఖల్లో 34 ఫిర్యాదు పెట్టెలను ఏర్పాటు చేసామన్నారు. బ్యాంకులలో పెద్ద ఎత్తున నగదు లావా దేవీలు జరిగితే బ్యాంకు అధికారులు పరిశీలించి సమాచారం అందించాలని సూచించారు. జిల్లా సరిహద్దులో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. గంజాయి సాగు చేసే రైతులు, సరఫరాదారులుపై ప్రత్యేక దృష్టి పెట్టి అటువంటి వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. గంజాయి విడిచి పెట్టిన రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, స్వయం ఉపాధి పథకాలు, బ్యాంకు రుణాలు, పశువులు, మేకలను మంజూరు చేయాలని స్పష్టం చేసారు. జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి ఉప సంచాలకులు ఎల్. రజని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా, డి. ఆర్. డి.ఏ. పి.డి వి. మురళి, ఐసిడిఏస్ పి.డి సూర్యలక్ష్మి వివిద శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి విద్యార్థులే కీలకం

మొదటి పేజీ తరువాయి...



విద్యార్థులు, 85 రకాల ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రధానంగా నాలుగు అంశాలలో ఈ ఎగ్జిబిషన్ను ఏర్పాటుచేశారు. సైన్సు, సోషల్ సైన్స్, మ్యాథ్స్, ఐ .సి .టి . " అనే అంశాల నుండి జూనియర్స్, సీనియర్స్ విభాగాలుగా ప్రదర్శించటమైనది, వీటి తో పాటు చిత్రలేఖనం, హస్తకళలు ఆర్ట్స్,క్రాఫ్ట్స్ అంశాలలో కూడా ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.ఏపీ ఎస్ డబ్ల్యు ఆర్ ఇ ఐ సొసైటీ కార్యదర్శి వారి ఉత్తర్వుల మేరకు ఉమ్మడి ఉత్తరాంధ్ర మూడుజిల్లాల డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్' ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా కలెక్టరు ఎం ఎన్. హరీందిరా ప్రసాద్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ప్రారంభ మయ్యింది. కార్యక్రమంలో ముందుగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన గావించి అంబేద్కర్ చిత్ర పటానికి పుష్పమాలాలంకరణ చేశారు. ప్రారంభ ఉపన్యాసంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, ఉమ్మడి విశాఖ జిల్లా డిసిఒ ఎస్.రూపవతి మాట్లాడుతూ ఫూచరాన్ 24' కార్యక్రమాన్ని నిర్వ హించటంలో గాల ముఖ్య ఉద్దేశ్యాలను, విద్యార్థులకు కాలిగే ప్రయోజనాలను వివరించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థిలో దాగివున్న ప్రతిభను, నైపుణ్యాలను వెలికి తీసి, ప్రోత్సహించటానికి తోడ్పడతాయన్నారు.గతంలో ఇదే పాఠశాలలో చదివిన విద్యార్థినులు అమెరికా,రష్యా వంటి దేశాలలో జరిగిన సైన్స్ శిక్షణా కార్యక్రమాలకు ఎంపికయ్యారని తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత మాట్లాడుతూ ' ఫ్యూచరాన్-24 లాంటి కార్యక్రమాలు విద్యార్థి లోకానికి ఎంతో స్ఫూర్తిదాయకమని, ఇతర విద్యార్థినులకు కూడా ఇటువంటి ఎగ్జిబిషన్ విజ్ఞానం తో పాటు, సృజనాత్మక ఆలోచనలను కలిగిస్తాయని సూచించారు.ఈ గురుకులాల్లో చదివే విద్యార్థినిలు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల కు చెందినవారు కానుక బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.అనంతరం ఎగ్జిబిషన్ కు సంబంధించి ఏ ఏ అంశాలలో ఎంత మంది విద్యార్థులు పాల్గొంటు న్నారో అడిగి తెలుసుకుని,వారిని అభినందించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి మాట్లాడుతూ 'ఫ్యూచరాన్- 24' లో వున్న నాలుగు అంశాలను కూలంకషంగా వివరించారు. సైన్సు మానవ జీవితానికి ఎంత ముఖ్యమో హ్యుమానిటీస్ కూడా అంతే ముఖ్యమనీ,మానవతా విలువలు వాటిద్వారా నేనేర్చుకుంటారనీ, అప్పుడే సమాజం అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలియ జేశారు. ఈ కార్య క్రమానికి ఏపీ ఎస్ డబ్ల్యు ఆర్ ఇ ఐ సొసైటీ జాయింట్ సెక్రెటరీ మురళీకృష్ణ విచ్చేసి ప్రాజెక్టులన్నింటినీ పరిశీలించారు.అదేవిధంగా శ్రీకాళుళం జిల్లా డిసిఒ ఎన్.బాలాజీనాయుడు, విశాఖపట్నం జిల్లా డిసిఒ రూపవతి, విజయనగరం జిల్లా డిసిఒ ఫ్లోరెన్స్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించి, శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం పలువురు ప్రధానాచార్యులు,న్యాయ నిర్ణేతలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడి ప్రోత్సహించి,ప్రదర్శనలను తిలకించారు.

# రూ.30 లక్షల జడ్పీ నిధులతో తాగునీటి సమస్యకు చెక్

మొదటి పేజీ తరువాయి...



గ్రామాల్లో ఏయే హామీలు ఇచ్చానో వాటన్నింటినీ నెరవేర్చినందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దానిలో భాగంగానే ఈరోజు 23 గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేశానన్నారు. దీంతోపాటు మండలంలో అనేక గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణానికి జిల్లా పరిషత్తులు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వాటిల్లో ఇప్పటికే కొన్ని నిర్మాణం జరిగాయని మరికొన్ని నిర్మాణంలో ఉన్నాయని కొన్ని భవిష్యత్తులో నిర్మాణం కానున్నాయన్నారు. తనకు అవకాశం ఉన్నంతవరకు మండలంలో ప్రతి సమస్య పరిష్కారానికి చొరవ చూపుతానని దీంతోపాటు ఉమ్మడి విశాఖ జిల్లాలో అన్ని మండలాలు గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ఇదే తరహా చొరవ చూపిస్తున్నామన్నారు. అయితే ఇప్పటికీ చాలా గ్రామాల్లో తాగునీరు సమస్య వెంటాడుతుందన్నారు. ఇటీవల విశాఖపట్నం జిల్లా పరిషత్ లో జరిగిన జెడ్పీ సర్వసభ్య సమావేశంలో కలెక్టర్ దినేష్ కుమార్ స్వయంగా పాడేరు డివిజన్లో 11 మండలాల్లో 1,350 గ్రామాలు ఇంకా అభివృద్ధికి దూరంగా ఉన్నాయని మౌలిక వసతుల కల్పన జరగలేదని వెల్లడించిన విషయాన్ని సుభద్ర పునరుద్ఘాటించారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన ఇప్పటికీ గ్రామాల్లో కనీస అవసరాలైన తాగునీరు, విద్య, వైద్యం వంటి వాటికి కూడా దూరంగా ఉండడం దురదృష్టకరమన్నారు. యుద్ధ ప్రాతిపదిక ఈ గ్రామాలలో మౌలిక వసతుల కల్పన, కనీస అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

## గలగండలో గ్రామంలో సిసి రోడ్డు, డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన

మండలంలో పెదగూడ పంచాయతీ గలగండ గ్రామంలో ఐదు లక్షల జాతీయ ఉపాధి హామీ నిధులతో నిర్మాణం కానున్న సిసి రోడ్డుకు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఎంపీపీ అరిసెల సీతమ్మ సోమవారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తొలిప్రాధాన్యమివ్వాలన్నారుతాను జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచి నేటి వరకు గిరిజన గ్రామాల్లోనూ అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాలోని గ్రామాల్లో మౌలిక వస్తువులు కల్పనకు ప్రాధాన్య ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తన నిధులు ఎక్కువ శాతం త్రాగునీరు, సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచులు మండి బాబురావు,సీసా సుభాష్ చంద్ర,వంతల గంగాధర్

ఎంపీటీసీ తమర్బ గణపతి, ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైఎస్ఆర్సిపి జే సి ఎస్ జిల్లా కన్వీనర్ అరబీరు జగబంధు, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు పద్మారావు, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ వాలంటీర్లను వెంటనే విధుల్లో తీసుకోని, 5నెలల బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొండా సన్నిబాబు డిమాండ్.**




పెదబయలు అక్టోబర్ 28మనం న్యూస్ : పెదబయలు మండలంలో గల 23 గ్రామ పంచాయతీల పరిధిలో గల 250 మంది గ్రామ వాలంటీర్ల తో ఈరోజు పెదబయలు లో గల గిరిజన ఉద్యోగుల సంఘ భవనంలో వాలంటర్ల సంఘం (సిఐటియు అనుబంధం) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు బొండా సన్నిబాబు మాట్లాడుతూ. గత వైసిపి ప్రభుత్వంలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు గ్రామాల్లో గిరిజనులు పేదలు పొందవలసినటువంటి పెన్షన్లు ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసేదాంట్లో ముఖ్యపాత్ర పోషించే పోషించేందుకు గత వైసిపి ప్రభుత్వం గ్రామస్థాయిలో వాలంటీర్లను ఎన్నిక చేసి నెలకు 5000 రూపాయలు గౌరవ వేతనం ఇస్తూ కొనసాగిస్తుండేవారు, ఎన్నికల సమయంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి, వాగ్దానాలను ఇచ్చి నేటికీ అధికారం చేపట్టి ఐదు నెలలు కావస్తున్న వాలంటర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తాత్సారం, చేస్తుంది. ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం వెంటనే వాలంటర్లకు బకాయి ఐదు నెలల వేతనాలు మంజూరు చేసి విధుల్లో తీసుకోవాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం, నెలకు పదివేల రూపాయలు గౌరవ వేతనం చెల్లించాలని , లేనియెడల గ్రామస్థాయిలో ఉన్నటువంటి వాలంటీర్ అందర్నీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని టిడిపి ప్రభుత్వానికి అధికారులకు డిమాండ్ చేస్తారు. , అలాగే, బలవంతంగా రాజీనామా చేసిన వాలీంటీర్స్, కొనసాగించాలని , ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగని, ధర్మాన పడాల్ మాట్లాడుతూ వాలంటార్ల ఉద్యమానికి ఆదివాసి గిరిజన సంఘం సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి వాలంటీర్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ప్రసాదు , బర్లు. కొండబాబు, గెమ్మెలి తాతబాబు, అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం పెదబయలు మండల అధ్యక్షులు బోండా గంగాధరం, అలాగే పాడేరు మండల అధ్యక్షులు సురేష్ కుమార్,సత్యారావు, , మండల నాయకులు ప్రసాద్,%వీ%.వినయ్ కుమార్, కె. మనోహర్,కృష్ణారావు, నాని,బాలకృష్ణ మరియు పెదబయలు లో గల అన్ని పంచాయితీ వాలీంటీర్స్ భారీ ఎత్తున పాల్గొవడం జరిగింది.

# జోనల్ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికుల ధర్నా

**సీఐటీయు ఆధ్వర్యంలో జెడ్ సి కి వినతి**




భీమునిపట్నం, అక్టోబర్ 28, మనం న్యూస్: పారిశుధ్య కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయు ఆధ్వర్యంలో సోమవారం జోనల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయు భీమిలి జోన్ కమిటీ అధ్యక్షులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ కార్మికులకు గత ఆరు నెలల నుండి పనిముట్లు సరఫరా చేయలేని కారణంగా పనిచేయటంలో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే కార్మికుల అందరికీ పనిముట్లు సరఫరా చేయాలని, సంవత్సర కాలం నుండి చనిపోయిన లేదా రిటైర్మెంట్ అయిపోయిన కార్మికులు స్థానంలో కార్మికుల కుటుంబం సభ్యులకు ఉద్యోగం ఇవ్వలేదని, దీనివలన కార్మికుల సంఖ్య తగ్గి పనికి ఇబ్బంది కలిగి, పని భారం పెరుగుతుందని వెంటనే ఆ ఉద్యోగాలు కార్మికుల కుటుంబ సభ్యులు చేత భర్తీ చేయాలని అన్నారు. అనారోగ్యం తో బాధపడుతున్న కార్మికుల స్థానం లో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. పారిశుధ్య కార్మికులందరికీ వెంటనే సేఫ్టీ పరికరాలు, సబ్బులు, నూనెలు, రైన్ కోట్లు ఇవ్వాలని అన్నారు. జీవో 25 ప్రకారం డెత్ ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలని అన్నారు. విజయవాడ వరద సహాయక చర్యల్లో పాల్గొన్న కార్మికులకు రెండు జతల బట్టలు, కుట్టుకూలి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని జోనల్ కమిషనర్ ప్రేమ ప్రసన్న వాణి కి అందచేశారు. ఈ కార్యక్రమం లో పారిశుధ్య కార్మికులతో పాటు సీఐటీయు నాయకులు రవ్వ నరసింగ రావు భాగం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గంగవరం మండలంలో వెలుగు ఆక్టివిటీస్ సమీక్ష

గంగవరం, అక్టోబర్ 28 మనం న్యూస్ : గంగవరం లో సోమవారం మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీఓ సమక్షంలో వెలుగు ఆక్టివిటీస్ పై సమేక్ష చేయటం జరిగింది . బ్యాంక్ లింకేజ్ టార్గెట్స్ సాధించాలని చెప్పడం జరిగింది . స్త్రీ నిధి ఎస్ పి ఏ లు గ్రామ సమాఖ్యలపై చర్చించడం మరియు గ్రామాలలో రికవరీ అయ్యే దిశగా %ఎ%% మరియు మహిళాపోలీసులు, వివో ఏ ల ని టీమ్ గా ఏర్పాటు చేయడం జరిగింది. జీవనోపాది రుణాలు స్త్రీనిధి ద్వారా, బ్యాంకు లింకేజ్ ద్వారా గా అర్హులయిన వారికి అందజేయాలని తెలియజేయడం జరిగినది. ఇతర అంశాలు: ఎస్ హెచ్ జి గ్రేడింగ్ , లైఫ్లీ హుడ్స్ గురించి చర్చించడం జరిగింది, వివో ఏ ల పనితీరుపై కూడా దృష్టి పెట్టాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపీపీ, ఈఓపిఆర్డ్ ,ఏపీఎం , స్త్రీనిధి మేనేజర్ .ఏబిపి ఫెల్లో పాల్గొన్నారు.





# నాణ్యమైన విద్యా ప్రమాణాలు మెరుగయ్యేలా ఉపాధ్యాయులకు శిక్షణ

అనంతగిరి అక్టోబర్ 28 మనంన్యూస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగు కొరకు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు మూడు రోజులుగా నిర్వహిస్తున్నట్టు మండల విద్యాశాఖ అధికారి కే బాలాజీ తెలిపారు అందులో భాగంగా మండలంలోని 3వ తరగతి నుండి 10వ,తరగతి వరకు బోధిస్తున్న ఉపాధ్యాయులకు బేస్ లైన్ శిక్షణ కార్యక్రమం మొదటి బేచికి ఈనెల 28నుండి మూడు రోజులు 100 మంది ఉపాధ్యాయులుతో నిర్వహించడం జరుగుతుందని,మొదటి రోజు బేస్ లైన్ శిక్షణ కార్యక్రమంకు సమగ్ర శిక్ష పాడేరు అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ కొమ్ము.భాస్కరరావు సందర్శించి అమూల్యమైన సూచనలు, సలహాలు ఇస్తూ ఈ శిక్షణ కార్యక్రమంను తప్పకుండా పాఠశాలలలో అమలుపరచాలని మండల విద్యాశాఖ అధికారి తెలియజేసారు.కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల విద్యాశాఖాధికారి కె.బాలాజీ,బేస్ లైన్ శిక్షణ రిసోర్స్ పర్సన్ సీఆర్పీలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ 'ఆధార్'లో అవకతవకలు

**అధిక రేట్లు వసూలు చేస్తున్న నిర్వాహకులు**

**పట్టించుకోని అధికార యంత్రాంగం**



దేవిపట్నం అక్టోబర్ 27 (మనం న్యూస్): అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవిపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ క్యాంపు స్థానిక ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ కట్టా సింహాచలం నేతృత్వంలో ఏర్పాటు చేయడమైనది. ప్రభుత్వ కార్యకలాపాలతో పాటు ప్రైవేట్ కార్యకలాపాలకు ఆధార్ తప్పనిసరిగా చేశాయి ప్రభుత్వాలు.. ప్రస్తుత ఆధార్ కార్డులో మార్పులు చేర్పుల కోసం ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేస్తే బాగుందు అని కొంతమంది బాధపడుతుంటే ఆధార్ క్యాంపులు పెడితే దోచుకు తిందాం అని చూసేవారు మరికొంతమంది.. అయితే నూతన ఆధార్ కొరకు జీరో చార్జి, అడ్రస్ మార్చుకోవడానికి 50 రూపాయలు, పేరు మార్చుకోవడానికి 50 రూపాయలు, డేట్ ఆఫ్ బర్త్ మార్చుకోవడానికి 50 రూపాయలు, ప్రభుత్వ ధర నిర్ణయించగా నిర్వాహకులు మాత్రం వంద రూపాయలు ఎక్కువ వేసుకుని 150 రూపాయలు తీసుకోవడం చర్చనీయాంశం అయింది. విద్యార్థులకు అప్పార్ ఐడి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకున్న నిర్ణయాన్ని కూడా నిర్వాహకులు తప్పుదోవ పట్టిస్తూ వారి ఆధార్ అప్డేట్ కొరకు 150 రూపాయలు తీసుకోవడం జరుగుతుంది. ఈ విషయంపై నిర్వాహకుల్ని మీడియా ప్రశ్నించగా వారి వద్ద సమాధానం లేదు. గిరిజనులను కాపాడవలసిన ఐటీడీఏ అధికారుల పర్యవేక్షణ లోపంతో నిర్వాహకులు మోసాలకు పాల్పడడం ఏమిటి? ఈ విధంగా ప్రజల్ని మోసం చేసే విధంగా ఆధార్ సెంటర్లు ఏర్పడుతున్నాయని గతంలో దేవి పట్నం మండలం వి రామన్నపాలెం పంచాయతీ వెలగపల్లి గ్రామంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసి అప్పటి సెక్రటరీ సంతకాన్ని ఫోర్జరీ చేసి అధిక రేట్లు వసూలు చేస్తున్నారని మనం తెలుగు దినపత్రిక ఆధారాలతో సహా ప్రచురించగా అప్పటి ఐటీడీఏ అధికారి సూరజ్ గనోరే ఆధార్ క్యాంపులను నిలిపివేయడం జరిగింది... మళ్లీ ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేసి ఇలా అధిక రేట్లు వసూలు చేస్తున్న నిర్వాహకులపై ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం వెంటనే చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని అలాగే ఆధార్ సెంటర్ లను ఏర్పాటు చేసిన చోట ప్రజలకు తెలిసే విధంగా రేట్లను డిస్ప్లే చేయించాలని పలువురు కోరుతున్నారు..

## బాణసంచా తయారీ, అమ్మకం వ్యాపారులకు నిబంధనలు తప్పనిసరి - ఎస్సై కే. షరీఫ్

**పిల్లలు బాణసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు అవసరం**



దేవీపట్నం అక్టోబర్ 29 (మనం న్యూస్): అల్లూరి సీతారామ రాజు జిల్లా రంపచోడవరం నియో జకవర్గం దేవీపట్నం మండలం పరిధిలో దీపావళి సందర్భంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని దేవీపట్నం ఎస్ఐ కే షరీఫ్ విలేకరు ల సమావేశంలో సోమవారం తెలియజేశారు. పిల్లలు బాణాసంచా కాల్చే సమయంలో తల్లిదండ్రులు,పెద్దలు దగ్గర వుండి. పిల్లలు ఎటు వంటి ప్రమాదానికి గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దీపావళి పర్వదినాన్ని జిల్లా ప్రజలు అందరూ ఆనం దంగా జరుపుకోవాలని. సాధ్యమైనంతవరకు కాలుష్యరహిత టపాసులనే కాల్చాలని. టపాసులు కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని. ముఖ్యంగా పిల్లలు పట్ల అప్రమత్తంగా ఉండాలని. పిల్లలు టపాసులు కాల్చే సమయంలో పెద్దల పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

జిల్లాలో బాణసంచా తయారీ లేదా విక్రయాలు లైసెన్సు కల్గిన దుకాణాల్లో మాత్రమే ప్రభుత్వ నియమనిబంధలనకు లోబడి బాణసంచా అమ్మాలని. బాణాసంచా లైసెన్సుదారులు బహిరంగ ప్రదేశాల్లో నిర్ణయించిన ప్రదేశాలలోనే ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకోని విక్రయించుకోవాలని. షాపుల వద్ద నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలి. బాణసంచా దుకాణాలకు దూరంలో వాహనాలను నిలుపుకునేలా చూసుకోవాలని సూచించారు.

లైసెన్సులు లేకుండా ఎవరైనా మందుగుండు సామగ్రి తయారుచేసిన. నిల్వ చేసినా. అమ్మినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై కే షరీఫ్ హెచ్చరించారు. దీపావళి రోజున ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా, సహాయం అవసరమైనా, అత్యవసర సమయంలో ఫైర్ స్టేషన్ కు 101,డయల్ 112 మండలంలో ఎక్కడైనా మందుగుండు సామగ్రి అక్రమ విక్రయాలు, నిల్వలకు సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు తెలియచేయాలని. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై కే షరీఫ్ తెలియచేసినారు.

# సామాజిక చైతన్యం ద్వారానే సైబర్ నేరాల అదుపు

**వాట్ సదస్సులో విశాఖ ఎంపి శ్రీభరత్**



మధురవాడ అక్టోబర్ 28 మనం న్యూస్ : సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ళ చేతికి చేరుతోందని, సామాజిక చైతన్యం ద్వారానే ఈ తరహా సైబర్ నేరాలను అదుపు చేయడం సాధ్యపడుతుందని విశాఖ పార్లమెంట్ సభ్యుడు, గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మహిళ సాధికారిక విభాగం, టెక్‌మాంత్రిక్ ఐటి సంస్థ సంయుక్తంగా సోమవారం నిర్వహించిన ఉమెన్ అండ్ టెక్నాలజి సదస్సులో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తున్నప్పటికి నేరపూరిత స్వభావం,మనుషుల మధ్య నమ్మకం సన్నగిల్లి ప్రతి ఒక్కరిని అనుమానంగా చూడటం పెరుగుతోందన్నారు. మహిళలు మానసికంగా ధృడంగా ఉన్నప్పుడే సైబర్ నేరాలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. సాంకేతికంగా విద్యావంతులైన మహిళలు సైబర్ నేరాల పట్ల అవగాహన,పెంచడంతో పాటు నేరస్తులపై చట్ట ప్రకారం శిక్షలు పడే వరకు సామాజిక కార్యకర్తలుగా తమ వంతు కృషి చేయాలన్నారు. విశాఖ నగర పోలీస్ కమీషనర్ శంకబ్రాత బాగ్చి మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని



వాటిలో అధిక శాతం సైబర్ నేరాలకు పాల్పడే వ్యక్తులకు చెందినవిగాగుర్తించామన్నారు.సామాజిక మాధ్యమాల ద్వారా కీలకమైన సమాచారాన్ని ముఖ్యంగా పాస్‌వర్డ్‌లు, చిత్రాలు వంటివి ఎవరితోను పంచుకోవద్దని సూచించారు. సైబర్ నేరస్తులు ఒంటిరి మహిళలను, యువతను, నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడుతున్నారని ఆయన వెల్లడిరచారు. ఆన్‌లైన్ మోసాలకు గురైనవారు ఏవిధమైన దాపరికం లేకుండా పోలీసు శాఖకు తక్షణ సమాచారం అందించాలని సూచించారు.సింబయాసిస్ అధినేత ఒ.నరేష్‌కుమార్ మాట్లాడుతూ ఇంటర్‌నెట్ యూజర్ల వ్యక్తిగత సమాచార గోప్యతను పాటించాలని, ఎలాంటి వివరాలు సామాజిక మాధ్యమాల పంచుకోవాలో తెలిసి ఉండాలన్నారు. సైబర్ సెక్యూరిటి అంశాలను నేటి తరం యువత నేర్చుకోవాలని సూచించారు.సైబర్ వేదింపులు ఎదురైనప్పుడు మానసికంగా ధృడంగా వ్యవహరించాలన్నారు. హిందూ దిన పత్రిక రెశిడెంట్ ఎడిటర్ సుమిత్ భట్టాచార్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల కంటే చదువుకున్న వారే సైబర్ నేరాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు.రక్షణ దళాల చర్చలలో సహితం సైబర్ నేరాలను ఎలా అదుపు చేయాలి అనేది అంశంగా మారిందన్నారు. విశాఖ ఇటీవల నిరుద్యోగ యువతను కంబోడియాలో బంధించి సైబర్ నేరగాళ్ళు అసాంఘిక కార్యకలాపాలకు వాడుకోవడం గమనించాలన్నారు. గీతం ఇఇసిఇ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ బి.రాజేష్ కుమార్ మాట్లాడుతూ డిజిటల్ ఉపకరణాల వినియోగంలో పడి వ్యక్తిగత సమాచార గోప్యత పాటించడం మరిచిపోతున్నామన్నారు.యువత నకిలి ఉత్పత్తులు,పైరేటెడ్ సాఫ్ట్‌వేర్‌లను వినియోగించ కుండా జాగ్రత వహించాలని సూచించారు. కార్యక్రమంలో టెక్ మాంత్రిక్ సిఇఓ సూర్య,గీతం మహిళా సాధికారిక విభాగం అధ్యక్షురాలు డాక్టర్ వి.బి.శ్రీవిద్య, ఐద్వా మహిళా సంస్థ కార్యదర్శి రమాదేవి,జిమ్‌సర్ సైకాలజి విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ వి.నివేధిత,గీతం న్యాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్.చిత్ర సక్సేన, పాలసి ఎనలిస్ట్ ఓషిన్ పి.సహారే, ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఫర్మెషన్ టెక్నాలజి అసోసియేషన్ అధ్యక్షురాలు ఎమ్.లక్ష్మి పాల్గొని టెక్నాలజి వినియోగంలో మహిళల పట్ల జరుగుతున్న ఆన్‌లైన్ నేరాలు, వివిధ చట్టాలపై ప్రశాంగించారు. కార్యక్రమానికి ఎమ్.జె.శ్రీకాంత్ సంధానకర్తగా వ్యవహరించారు.

## వెలుగు వివోఏలు మూడు సంవత్సరాల కాల పరిమితి వెనక్కి తీసుకోవాలని ఆందోళన



పెదబయలు అక్టోబర్ 28మనం న్యూస్ : అల్లూరి జిల్లా పెదబయలు మండలం మండల కేంద్రంలో గల గ్రామైక్యాల సంఘం లో పనిచేస్తున్న వివోలుగా సుమారు 59 మంది వృత్తిలో కొనసాగుతున్న వివో ఏ లను వర్ల రామయ్య మాజీ మంత్రి జిల్లా పరిషత్ సమావేశంలో వివోఏ ల పై మూడు సంవత్సరాల కాల పరిమితి సర్కులను తెరపైకి తీసుకొని వచ్చినందుకు తీవ్రమైన ఒత్తిడి పనిలో ఉన్న వివో ఏ లను పనిచేసినప్పటికీ కాల పరిమితి పెట్టడం ఎంతవరకు సమంజసం అని కే ధనలక్ష్మి ప్రధాన కార్యదర్శి ఒక డిమాండ్ పేర్కొన్నారు, ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు సంవత్సరాల కల పరిమితి సర్కులర్ వెంటనే రద్దు చేయాలని, ఆందోళన చేపడుతామని నిర్ణయించారు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తారు, ఉద్యోగ భద్రత కల్పించి రాజకీయ ఒత్తిడి తగ్గించాలని కోరారు, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని తెలిపారు, లేనిపక్షంలో మండల స్థాయి లో పెద్ద ఆందోళన చేపడుతామని కోరారు. ఈ కార్యక్రమంలో, త్రినాథ్ రమేష్ జ్యోతి రాణి తదితర వి ఓ ఏ లు పాల్గొన్నారు

# కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం

**నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి**

విశాఖపట్నం, అక్టోబరు-28 మనం న్యూస్:- కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చి దిద్దేందుకు నగర ప్రజలు సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని అందరికీ ఆమె స్ఫూర్తినిచ్చారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు జివిఎంసి యంత్రాంగం వారంలో ఒకరోజు ప్రజా రవాణాలను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపద్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య



నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనా పరమైన కార్యక్రమాలు నిత్యం చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

# రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ సస్పెండ్

## రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం వెల్లడి విచారణ అధికారిగా గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్ రాజు


(ఫైల్ ఫోటో)

రాజవొమ్మంగి మనం న్యూస్ అక్టోబర్ 28:- రాజవొమ్మంగి గిరిజన బాలికల గురుకల కళాశాలలో గత నాలుగు రోజులక్రితం స్థానిక ఎం పి పి సాధారణ వసతిగృహ పరిశీలనకు కళాశాలకు వెళ్ళడం అక్కడ అధ్యాపకుడు ఉండే గృహంలో ముప్పై నాలుగు బస్తాల బియ్యం దాచి ఉంచడం పాఠకులకు తెలిసిన విషయమే. కాగాజి రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో అక్రమంగా బియ్యం నిల్వ చేసినందుకుగాను అదేవిధంగా విద్యార్థులతో బియ్యం బస్తాలు మొయించి నందుకు గాను జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ యల్. సలోమిని విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు.


(ఫైల్ ఫోటో)

సోమవారం స్థానిక ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఛాంబర్లో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్ట సింహాచలం మాట్లాడుతూ రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికల కళాశాలలో ఈనెల 24వ తారీకున కళాశాలలో అక్రముగా నిల్వ చేసిన బియ్యం విషయం వెలుగులోకి వచ్చినందున దీనిపై గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతిని ప్రాథమిక విచారణ చేసి నివేదిక సమర్పించమని ఆదేశించడం జరిగిందని, అదేవిధంగా ఈ నివేదిక ఆధారంగా, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ యల్. సలోమిని విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ బియ్యం అక్రమ నిల్వ ఉంచినందుకు అదేవిధంగా సహకరించిన సిబ్బంది పై పూర్తి స్థాయిలో విచారణ చేసి నివేదికను 10 రోజులలోపు సమర్పించే విధంగా గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్ రాజు ను విచారణ అధికారిగా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. విచారణలో రుజువైతే బియ్యం అక్రమ నిల్వ కు సహకరించిన సిబ్బందిపై సఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అయన తెలిపారు.



## గోవా సముద్రంలో ప్రజలను రక్షించే పరికరాలను పరిశీలించిన కార్పొరేటర్ల బృందం

విశాఖపట్నం అక్టోబర్ 28 మనం న్యూస్: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కార్పొరేటర్ల బృందం గోవా రాష్ట్రంలో పనాజీ రాజధాని లో మీరా మీర్ బీచ్ ను సందర్శించారని జీవీఎంసీ కార్యదర్శి బి.వి.రమణ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు గోవా రాష్ట్రంలోని పనాజీ రాజధాని మేరా మీర్ సముద్రపు బీచ్ ను సందర్శించి, సముద్రంలో లోపల ప్రజలు ఆటవిడుపులో అనుకోకుండా మునిగిపోతున్నప్పుడు ఏ విధంగా రక్షించాలి అనే అంశంపై పరికరాలను మూడు దశల్లో ప్రాక్టికల్ గా వివరించి ప్రదర్శించారని కార్యదర్శి తెలిపారు. సముద్రపు ఒడ్డున ప్రజలను అప్రమత్తం చేయుటకు వాడుతున్న సమాచార యంత్రాలు అయిన రోబో మిషన్, అనౌన్స్మెంట్, సీసీ కెమెరాలు ద్వారా నిరంతరం గజ ఈతగాలను నిఘా వుంచి ప్రజల ప్రాణాలను రక్షించి ప్రథమ చికిత్స అందించడం తదితర అంశాలపై వివరించి క్షుణ్ణంగా పదర్శించారన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్, ఫ్లోర్ లీడర్లు, కార్పొరేటర్లు, జీవీఎంసీ ఉప కార్యనిర్వహక ఇంజనీర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ మార్కెటింగ్‌పై అవగహన సదస్సు



ముంచంగిపుట్టు అక్టోబరు 28(మనం న్యూస్): మండలంలో గల చిప్పపుట్టు, తాడపల్లి గ్రామంలో కాఫీ అనుసంధాన కార్యకర్తలు కాఫీ మార్కెటింగ్ పై కాఫీ రైతులకు అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాఫీ రైతులు పూర్తిస్థాయిలో పక్వానికి వచ్చిన కాఫీ పండ్లను మాత్రమే సేకరించి ఐటిడిఏకు విక్రయించాలన్నారు. బెబి పల్పర్ లో ఆడించిన పర్చ్ మెంట్ కాఫీను పది రోజులు డ్రాయింగ్ యార్డ్ లో ఆరబెట్టి గిరిజన సహకార సంస్థలో విక్రయిస్తే రైతులకు అధిక ధరలు లభిస్తుందన్నారు. పేడ నీళ్ళతో చల్లిన వీధులో ఆరబెడితే కాఫీ నాణ్యత తగ్గుతాయన్నారు. బాగా పండిన కాఫీ పండ్లను మాత్రమే సేకరించి విక్రయిస్తే రైతులకు గిట్టుబాటు ధరలు వస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో 15 పంచాయితీలకు చెందిన కాఫీ లైజన్ వర్కర్స్, ఫిల్డ్ కన్సల్టెంట్స్, జిసీసీ సిబ్బంది, ఆయా గ్రామాల కాఫీ రైతులు పాల్గొన్నారు.





## ఘనంగా అంతర్జాతీయ యానిమేషన్ దినోత్సవం

తగరపువలస, అక్టోబర్ 28, మనం న్యూస్: జీవిఎంసీ 1 వ వార్డు బంగ్లామెట్ట ప్రాథమిక పాఠశాల లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు అంతర్జాతీయ యానిమేషన్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యానిమేషన్ చలన చిత్రాలను ప్రదర్శించడం, వర్క్షాప్‌లు నిర్వహించడం, కళాకృతులు, స్టిల్స్‌ను ప్రదర్శించడం, సాంకేతిక ప్రదర్శనలు అందించడం, యానిమేషన్ కళను ప్రోత్సహించడంలో సహాయపడే ఇతర కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సాంస్కృతిక సంస్థలు కూడా చేరాలని ప్రధానోపాధ్యాయుడు అప్పలరాజు తెలియజేశారు. ఇవి అసాధారణమైన సాంకేతికతలను ప్రదర్శిస్తాయని డ్రాయింగ్, పెయింటింగ్, తోలుబొమ్మలు, వస్తువులను యానిమేట్ చేయడం, మట్టి, ఇసుక, కాగితం, కంప్యూటర్ ఉపయోగించి అనేక యానిమేటెడ్ చలనచిత్రాలు అశాబ్దికమైనవి కాబట్టి, క్రాస్ కల్చరల్ ఎక్స్‌ప్రెషన్, కమ్యూనికేషన్‌కి ఇది గొప్ప అవకాశమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, ఈగల సంజీవి, బుగత మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీల అభివృద్ధి పై కార్యదర్శులు దృష్టి పెట్టాలి

### సమీక్షలో ఎంపీడీఓ ఎ వివి కుమార్

అనంతగిరి అక్టోబర్28(మనంన్యూస్) మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు శెట్టి నీలవేణి అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యదర్శులతో పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలపై సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశం నుద్దేశించి ఎంపీడీఓఎవివి.కుమార్ మాట్లాడుతూ కల్లెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయం ఉద్యోగులు హాజరు ప్రతిరోజు తప్పనిసరిఅని కార్యదర్శులు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు.ఏపీ సేవ ఈ-సర్వీసెస్ లపై వచ్చిన సర్వీస్ నగదు పెండింగ్ లేకుండా సకాలంలో ప్రభుత్వ ఖజానకు జమ చేస్తున్నారా లేదా అలాగే సేవలు రోజుకి పదికి తక్కువకాకుండా సేవలు రిజిస్టర్లో నమోదు కూడా కార్యదర్శులు పర్యవేక్షిస్తూ ఉండాలని ఈ విషయంలో ఏ సచివాలయంలో అయిన సేవలు తక్కువగా ఉన్న ఆయా సచివాలయం సిబ్బంది అందరి పై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు 24పంచాయితీలో ఉన్న స్విప్ షెడ్లు వినియోగం లోకి వచ్చేలా సంబంధిత పంచాయితీ కార్యదర్శులు చొరవ చూపాలని క్లాప్ మిత్రల వేతనాలు వెంటనే చెల్లించాలని,ట్రై సైకిల్ లు,వీదిదీపాలు మరమత్తులు చేయించాలని, ఇంజనీరింగ్ అసిస్టెంట్లద్వారా ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలైన పీఎం జన్మన్ 2023-24,2024-25 పీఎం ఆవస్ యోజన 2021-22, ఎన్టీఆర్ హౌసింగ్ 2016-17 నుండి 2019-20 సంవత్సరానికి సంబంధించి హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన కల్పించి సకాలంలో పూర్తి చేయుట వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా సంరక్షణ కార్యదర్శి క్రమం తప్పకుండా పాఠశాల,అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తునార లేదా అలాగే అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం అందించే పోషక పదార్థాలు పిల్లలకు సక్రమంగా అందుతున్నాయా లేదా చూడవలసిన బాధ్యత మహిళా సంరక్షణ కార్యదర్శిదే నని తెలిపారు ప్రతి నెల మొదటి శుక్రవారం బాల్య వివాహాలు నిరోధం పై అవగాహన కార్యక్రమం మహిళా సంరక్షణ కార్యదర్శులు నిర్వహించేలా పంచాయితీ కార్యదర్శి పర్యవేక్షించాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆదేశాలు మేరకు అనంతగిరి మండలంలో ఒక గ్రామ పంచాయతీని ఉమెన్ ఫ్రెండ్లి గ్రామ పంచాయతీ గా గుర్తించుట పంచాయితీ కార్యదర్శులు వెలుగు సిబ్బందితో కలిసి అవసరమైన సమాచారం సేకరించాలని ఆదేశించారు.



## నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన టి చైతన్య కళ్యాణ్




చింతూరు, మనం న్యూస్ అక్టోబర్ 28: చింతూరు ఎంపీడీవో గా కొత్తగా నియమితులైన చైతన్య కళ్యాణ్ అంతకు పూర్వం పోలవరం ఎంపీడీవోగా 6 నెలలు పనిచేసిన చైతన్య, నేరుగా చింతూరు ఎంపీడీవోగా నియమితులయ్యారు. అంతకుముందు ఉన్న ఎంపీడీవో రవి తిరువూరుకి బదిలీ అనంతరం, మోతుగూడెం కార్యదర్శి మోహన్ తాత్కాలిక ఎంపీడీవో గా కొన్ని రోజులపాటు బాధ్యతలు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం చింతూరు ఎంపీడీవోగా చైతన్య కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించారు.

## జోన్ -2 ప్రజావాణిలో వినతుల వెల్లువ

మధురవాడ అక్టోబర్ 28 మనం న్యూస్ : జీవీఎంసీ జోన్ టూ మధురవాడ జోనల్ కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పలు సమస్యలపై 15 వినతులు అందాయి.ఇందులో భాగంగా జీవీఎంసీ ఆరో వార్డు పరిధి పిఎం పాలెం గాయత్రి నగర్ సమీపంలో స్పీడ్ బ్రేకర్లు వేసి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని కోరారు. ఏడవ వార్డు పాత మధురవాడ మెట్ట ప్రాంతంలో వీధిలైట్లు సమస్యను పరిష్కరించాలని కోరుతూ మధురవాడ సిపిఐ సభ్యులు జోన్ 2



జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలానికి వినతి పత్రం అందజేశారు. జీవీఎంసీ ఆరో వార్డు పరిధి రేవళ్ళ పాలెం ప్రాంతం రహదారి మొత్తం గతుకుల మాయంగా ఉందని రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## విమ్స్‌లో న్యూరో వైద్య శిబిరం

**ఉచితంగా వైద్య పరీక్షలు, చికిత్స**

విశాఖపట్నం, అక్టోబర్ 28 మనం న్యూస్: వరల్డ్ స్ట్రోక్ డే ను పురస్కరించుకొని విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నందు మంగళవారం న్యూరో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డైరెక్టర్ డాక్టర్ కె. రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరం నందు బ్రెయిన్ స్ట్రోక్, నరాల సమస్యలు, మూర్ఛ వ్యాధి, తలనొప్పి, పక్షవాతం చిన్నపిల్లలకు మానసిక వైకల్యం మొదలగు రోగాలను నిర్ధారించే వైద్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి ఉచితంగా వైద్య పరీక్షలు చేయటంతో పాటు మందులు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే న్యూరో మెడిసిన్ కు సంబంధించిన చికిత్సలు ఉచితంగా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఓపి బ్లాక్ నందు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని కోరారు.

**ఉచిత వైద్య పరీక్షలు**

ఈ వైద్య శిబిరానికి విచ్చేసిన రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యంగా మూర్ఛ వ్యాధి నిర్ధారించేందుకు ఈ ఈ జీ ,బ్రెయిన్ స్ట్రోక్ నిర్ధారించేందుకు సిటీ స్కాన్ ను ఉచితంగా చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే అవసరమైన రక్త పరీక్షలను, వైద్య పరీక్షలను ఉచితంగా చేస్తున్నట్లు డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు పేర్కొన్నారు.

# 134 పరుగుల అధిక్యంలో హిమాచల్ ప్రదేశ్

**తొలి ఇన్నింగ్స్ లో 134 పరుగుల అధిక్యంలో హిమాచల్ ప్రదేశ్**

**మెరుపు ఇన్నింగ్స్ ఆడిన హిమాచల్ ప్రదేశ్ కెప్టెన్**

**డబుల్ సెంచరీకి చేరువలో వికెట్ కోల్పోయిన హిమాచల్ ప్రదేశ్ కెప్టెన్ రిషి ఆర్ దావన్**

**హిమాచల్ ప్రదేశ్ పరుగులకు బ్రేకులు వేసిన ఆంధ్ర బౌలర్లు**







మధురవాడ అక్టోబర్ 28మనం న్యూస్ : ఆంధ్ర,హిమాచల్ ప్రదేశ్ గ్రూప్ బి రంజీ ట్రోఫీ మ్యాచ్ ఆదివారం విశాఖపట్నం పీఎం పాలెంలోని ఏసీఏ%–%వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మూడో రోజు హిమాచల్ ప్రదేశ్ తొలి ఇన్నింగ్స్ సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. తొలి ఇన్నింగ్స్ బరిలోకి దిగిన హిమాచల్ ప్రదేశ్ మూడో రోజు మ్యాచ్ సమయం ముగిసేసరికి 150 ఓవర్లలో 9 వికెట్లు నష్టానికి 478 పరుగులు చేసి 134 పరుగులు అధిక్యంలో ఉన్నది.బ్యాటింగ్ బరిలోకి దిగిన హిమాచల్ ప్రదేశ్ క్రీడాకారులు ఆకాష్ పి వశిష్ట్ 85పరుగులు చేసి అర్ధ సెంచరీ చేసి అవుట్ అయ్యాడు. జట్టు కెప్టెన్ రిషి ఆర్ ధావన్ గ్రౌండ్లో బ్యాట్ తో చెలరేగిపోయాడు. 318 బంతుల్లో 19 ఫోర్లు, రెండు శిక్షులతో 195 పరుగులు చేసి డబల్ సెంచరీకి చెరువలో వికెట్ కోల్పోయాడు.ముకుల్ నేగి 42పరుగులు చేసి అర్ధ సెంచరీకి చేరువలో అవుట్ అయ్యాడు.లోయర్ ఆర్డర్ లో దిగిన అర్పిత్ ఎస్ గులేరియా, దివేశ్ ఆర్ శర్మ లు చెరువు 15 పరుగులు చేసి నాటౌట్ గా బరిలో నిలుచున్నారు.

**బౌలింగ్లో సత్తా చాటినా ఆంధ్ర**

బౌలింగ్ బరిలో దిగిన ఆంధ్ర జట్టు బౌలర్ కెవి శశికాంత్ తన అద్భుతమైన బౌలింగ్ తో హిమాచల్ ప్రదేశ్ పరుగులకు బ్రేకులు వేసి నాలుగు వికెట్లను కైవసం చేసుకున్నాడు. పి వీఎస్ ఎన్ రాజు కూడా అద్భుతంగా రానించి మూడు వికెట్లను కైవసం చేసుకున్నాడు.త్రి పూర్ణ విజయ్, మనీష్ లు తలోక వికెట్ ను సొంతం చేసుకున్నాడు. ఆంధ్ర అద్భుతమైన బౌలింగ్ తో హిమాచల్ ప్రదేశ్ పరుగులకు బ్రేకులు వేసి స్కోర్ ని నిలుపుదల చేశారు.

# ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసిన వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**వీరందరికి ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించాలి !**

**రాష్ట్రంలో 15 వేల మంది ని రోడ్డును పడేసిన కూటమి ప్రభుత్వం !!**

**ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజ్ కార్పొరేషన్ కాంట్రాక్ట్, ఒప్పంద కార్మికుల సంఘము**



విశాఖపట్నం, అక్టోబరు 28. మనం న్యూస్: రాష్ట్రంలో ప్రభుత్వ మద్యం దుకాణంలో 5 ఏళ్ళు సూపర్వైజర్లు సేల్స్ మేనేజర్లుగా పనిచేసిన వారికి కూటమి ప్రభుత్వం ప్రత్యేమ్నాయంగా ఉపాధి కల్పించి వారిని ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జి.ఎస్.జె అచ్యుత రావు, కసిరెడ్డి సత్యనారాయణ కోరారు. సోమవారం అల్లిపురం ఏఐటీయూసీ కార్యాలయంలో ఏపీ బేవరేజ్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జిఎస్. జె.అచ్యుత రావు, కసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత ప్రభుత్వహయంలో సుమారు 15000 మంది సూపర్వైజర్లు సేల్స్ మేనేజర్, వాచ్మెన్లుగా ప్రభుత్వం మద్యం దుకాణంలో పనిచేశారని, వీరందరినీ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నూతన మద్యం పాలసీ ద్వారా వీరందరినీ తొలగించడం అన్యాయమని అన్నారు. కూటమి ప్రభుత్వం వీరికి ప్రత్యమాయంగా ఉపాధి అవకాశాలు కల్పించకుండా వారిని వారి కుటుంబాన్ని రోడ్డున పడేసారని, కూటమి ప్రభుత్వ ఐదేళ్లలో 20 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తున్నామని చెప్తున్నారు తప్ప ఇప్పటికే వాలంటీర్లు 2 లక్షల 60 వేల మంది ఉపాధి కోల్పోయారని, ఇప్పుడు వీరు 15000 మంది రోడ్డున పడ్డారని అన్నారు. ఉన్న ఉద్యోగాల్ని కూటమి ప్రభుత్వం ఊడ గొడుతుందని, ఏపీ స్టేట్ బేవరేజెస్ ఎండిఓ వీరందరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మాయ మాటలు చెప్పి నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. వీరందరూ వైసిపి పార్టీకి సంబంధించిన వారు కాదని ఉపాధి కోసం మద్యం దుకాణంలో పని చేసే వారిని వీరందర్నీ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని లేనిపక్షంలో ప్రభుత్వ మద్యం దుకాణాలు సిబ్బందితో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మన్మధరావు, కె.అచ్యుతరావు, సంఘం అధ్యక్షులు మోహన్ రావు, హరినాధరావు, గణేష్ మహదేవ్ రాము తత్తర్లు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక:**

ఈ సమావేశంలో ఏపీ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఏఐటీయూసీ యూనియన్ విశాఖ జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా పి. మోహన్ రావు, కార్యదర్శిగా బి.హరినాధరావు, ఆర్గనైజర్ సెక్రెటరీగా, కెంగువ అచ్యుత రావు, ఉపాధ్యక్షులుగా పి. గణేష్, సహాయ కార్యదర్శి జి. సురేష్, కోశాధికారిగా జై. మహదేవ్, కమిటీ మెంబర్లుగా వి. రాము, డి.రామ్ సురేష్, పి. దుర్గారావు, కె.గణేష్, ఎం. శ్రీనులను ఎన్నుకున్నారు.

## స్టీల్ ప్లాంట్లో బ్లాస్ట్ ఫర్నేస్ 2 పునః ప్రారంభం



విశాఖపట్నం అక్టోబర్ 28 మనం న్యూస్ : విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఆరు నెలల కిందట మూతబడిన బ్లాస్ట్ ఫర్నేస్ -2 సోమవారం ఉదయం పునః ప్రారంభం అయింది.దీనిని ప్లాంట్ సిఎండి ఏకె సెక్సేనాతో పాటు పలువురు అధికారులు ప్రారంభించారు. దీనిని ప్రారంభించడంతో నెలకు రెండు లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అదనంగా జరుగుతుందని అధికారులు తెలిపారు. అంతరాయం లేకుండా కొనసాగించాలని కార్మిక యూనియన్ నాయకులు పేర్కొన్నారు.

# ఏయూలో శ్రీరామనేని కోదండరామయ్య క్రీడా భవనం ప్రారంభం

**క్రీడలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తాం**
**ఎం.పి శ్రీ భరత్**
**కోదండ రామయ్య స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉంది**
**మానసిక ఆరోగ్యానికి క్రీడలు దోహదపడతాయి**
**నేటితరం చిన్నారులను క్రీడలకు దగ్గర చేయాలి**



విశాఖపట్నం అక్టోబర్ 28 మనం న్యూస్: క్రీడలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించే దిశగా కృషి చేస్తామని విశాఖ ఎం.పి శ్రీ భరత్ అన్నారు. సోమవారం ఉదయం ఏయు సిల్వర్ జూబ్లీ క్రీడామైదానం లో బాస్కెట్ బాల్ మైదానం ఎదురుగా భారతీయ బాస్కెట్ బాల్ కోచ్ స్వర్గీయ శ్రీరామనేని కోదండరామయ్య స్మారక క్రీడా భవనాన్ని ఆయన ప్రారంభించారు. శ్రీరామనేని కోదండరామయ్య విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడా రంగానికి కోదండ రామయ్య చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన స్ఫూర్తిని కొనసాగించే దిశగా మనమంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. శ్రీరామనేని కోదండరామయ్య చేసిన మంచి పనులను ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని, నేటితరం పిల్లలు స్మార్ట్ ఫోన్లకు బానిసలు అవుతున్నారని, వీరిని క్రీడలకు దగ్గరగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో క్రీడలకు అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేస్తామని చెప్పారు. క్రీడలను ప్రోత్సహించే నాయకత్వం రాష్ట్రంలో ఉందని



చెప్పారు. క్రీడా పాఠశాలలు రావాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల,కళాశాల స్థాయిలో అథ్లెటిక్స్ అభివృద్ధి చేయాలని సూచించారు.

విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్( కేశినేని చిన్ని) మాట్లాడుతూ జాతీయస్థాయిలో క్రీడలకు గుర్తింపు తెచ్చి, వాలీబాల్ రంగంలో ఎందరో క్రీడాకారులను తీర్చిదిద్దిన కోదండరామయ్య మా ప్రాంతం వ్యక్తి కావడం తమకెంతో గర్వకారణం అన్నారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ కోదండ రామయ్య స్ఫూర్తిని ఆయన కుటుంబ సభ్యులు ముందుకు తీసుకువెళ్లడం మంచి పరిణామం అన్నారు. ప్రభుత్వపరంగా క్రీడాకారులను ప్రోత్సహించడానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని చెప్పారు. ఈ భవన నిర్మాణానికి సహకారం అందించిన ఏయూ అధికారులను అభినందించారు. క్రీడాకారులకు అవసరమైన వసతులు, వారి అవసరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించి క్రీడలను ప్రోత్సహిస్తామని అన్నారు. శాసనసభ్యులు పి.వి.జి.ఆర్ నాయుడు( గణబాబు) మాట్లాడుతూ తన గురువుగా శ్రీరామనేని కోదండరామయ్య తో ఉన్న అనుబంధం అనిర్వచనీయమన్నారు. విశాఖ వాసుల గుర్తించుకునే విధంగా ఈ కార్యక్రమం నిలిచిందని చెప్పారు. ఆయన ఎక్కువ కాలం గడిపిన వాలీబాల్ కోర్టుకు పక్కనే ఈ భవనాన్ని నిర్మించడం, క్రీడలకు ఎంతో ఉపయోగంగా నిలుస్తుందన్నారు. ఉమ్మడి ఏపీలో క్రీడా సంఘాలన్నిటిని ఏకం చేసి, ఏకతాటిపై నిలిపిన వ్యక్తి కోదండరామయ్య అని అన్నారు. వాలీబాల్ పితామహుడిగా ఆయన నిలిచారని చెప్పారు. నాయకత్వం, నిర్వహణ సామర్థ్యాలు ఆయనలో అపారంగా ఉన్నాయని అన్నారు.

మాజీ మంత్రి, మాజీ ఎంపీ వి. హనుమంతరావు మాట్లాడుతూ క్రీడాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన ఏకైక వ్యక్తి కోదండరామయ్య అని, ఆయనతో తనకున్న అనుబంధాన్ని వివరించారు. టాలెంట్ ఉన్న వారిని గుర్తించి ప్రోత్సహించడం కోదండరామయ్య తత్వమన్నారు. క్రీడల కోసం ఆయన ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు.

కోదండరామయ్య కుమారుడు శ్రీధర్ మాట్లాడుతూ తన తండ్రికి క్రీడలు తప్ప వేరే ధ్యాస ఉండేది కాదన్నారు. ఆయన పేరు మీదుగా చిరస్థాయిగా నిలిచే పని చేయాలని ఏయూలో ఈ భవనాన్ని నిర్మించామన్నారు. ఈ ప్రక్రియలో ఏయు అందించిన సహకారం మరువలేమని చెప్పారు. 250 మంది కూర్చునే విధంగా అధునాతన ఏసీ ఆడిటోరియం దాదాపు రెండు కోట్లకు పైగా ఖర్చు చేసి నిర్మించడం జరిగిందని చెప్పారు.

కార్యక్రమంలో భాగంగా ఒలంపిక్ క్రీడాకారిణి ఏర్రాజీ జ్యోతిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమెకు ఐదు లక్షల రూపాయల చెక్కును దాతలు బహూకరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, ఏ.యూ విసి ఆచార్య జి.శశిభూషణరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు, మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్,ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ. నరసింహ రావు,శ్రీ రామనేని కోదండ రామయ్య సోదరుడు ఏ పి ఒలింపిక్ అసోసియేషన్ మెంబెర్ ,శ్రీ రామనేని రామలింగ ప్రసాద్,క్రీడా విభాగాధిపతి ఆచార్య పల్లవి, సంచాలకులు ఆచార్య ఎన్. విజయ మోహన్, విశ్రాంత ప్రిన్సిపల్ ఆచార్య బి ప్రసాదరావు, ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ప్రొఫెసర్ షారోన్ రాజు,కోదండరామయ్య కుటుంబ సభ్యులు, అర్జున ద్రోణాచార్య అవార్డు గ్రహీతలు, కోదండ రామయ్య శిష్యులు, ఒలింపిక్ విశాఖ సెక్రటరీ కే సూర్యనారాయణ, ఒలింపిక్ మాణిక్యాలు నాగేశ్వరరావు అభిమానులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## వాల్తేర్ డివిజన్‌లో విజిలెన్స్ అవేర్నెస్ వీక్ ప్రారంభం

విశాఖపట్నం అక్టోబర్ 28 మనం న్యూస్: సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని వాల్తేర్ డివిజన్‌లో విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ ప్రారంభమైంది. డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ డి ఆర్ ఎం కార్యాలయంలో అధికారులు సిబ్బందికి సమగ్రత ప్రతిజ్ఞ చేయించడంతో వారం రోజుల దీక్ష ఈరోజు ప్రారంభమైంది. డివిజన్ వ్యాప్తంగా వివిధ రైల్వే స్టేషన్లు, సబ్ డివిజన్ యూనిట్లలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

వారం పొడవునా, అప్రమత్తతపై అవగాహన పెంచడానికి స్టేషన్లు మరియు బహిరంగ ప్రదేశాలలో బ్యానర్లు మరియు పోస్టర్లు ప్రముఖంగా ప్రదర్శించబడతాయి. ప్రజలను మరింత నిమగ్నం చేయడానికి, విజిలెన్స్ అవగాహనను ప్రోత్సహించే ఆడియో జింగిల్స్‌ను పిఏ సిస్టమ్ ద్వారా స్టేషన్‌లలో, నిర్వహించబడిన అవగాహన డ్రైవ్‌లతో పాటు ప్రసారం చేయబడుతుంది. అదనంగా, డివిజన్ సెమినార్లు, వ్యాస రచన, డిబేట్ మరియు డ్రాయింగ్ పోటీలతో సహా ఉద్యోగుల కోసం వరుస కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

ఏ డి ఆర్ ఎం (ఇన్ఫ్రా) సుధీర్ కుమార్ గుప్తా, ఏడియారం (ఆపరేషన్స్) మనోజ్ కుమార్ సాహూ, సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ రంజన్ మొహంతి, శాఖ అధికారులు మరియు సిబ్బంది ప్రతిజ్ఞలో పాల్గొన్నారు.

# జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో 89 వినతులు

**నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి**



విశాఖపట్నం, అక్టోబరు-28 మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (%ూ+ూ%) కు 89 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో ఆమె జివిఎంసి కమీషనరు డా.పి.సంపత్ కుమార్ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 89 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 02, 2వ జోన్ కు 17, 3వ జోన్ కు 12, 4వ జోన్ కు 05, 5వ జోన్ కు 22, 6వ జోనుకు 10, 8వ జోన్ కు 11, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 10 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %ీ% అకౌంట్సు విభాగమునకు 04, రెవెన్యూ విభాగమునకు 09, ప్రజారోగ్య విభాగమునకు 08, పట్టణ ప్రణాళిక విభాగమునకు 45, ఇంజినీరింగు విభాగమునకు 12, యు.సి.డి విభాగానికి 11 కలిపి మొత్తంగా 89 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

**ప్రజా ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించండి**
**-జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్.**

అనంతరం జీవీఎంసీ కమిషనరు మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులు మరలా తరచుగా వస్తున్నాయని, లో వచ్చిన ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై సంబంధిత సీనియర్ అధికారులు వారితో చర్చించి ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించేలా కార్యాచరణ చేపట్టాలని జివిఎంసి అధికారులను కమీషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఆర్.సోమన్నా రాయణ, ప్రధాన ఇంజనీర్ పి.శివప్రసాద రాజు, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, సిసిపి ఎ.ప్రభాకర రావు, సిపి మీనాకుమారి, డిసి(రెవెన్యూ) శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం.దామోదరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవరెడ్డి, ఎఫ్.ఎ%ి%ఎ.ఓ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజినీర్లు గోవిందరావు, శాంసన్ రాజు, సంపత్ కుమార్, డిపిఒ లు చంద్రిక, ఎం.వి.డి ఫణిరామ్, డిసిపి రామలింగేశ్వర రెడ్డి, ఎసిపి హరిదాసు, సిటీ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ ఎన్.కిషోర్, స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, బయోలజిస్ట్ సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ డైరీ తగ్గించిన ఆవు పాలు

# రేటును పెంచాలి

కే కోటపాడు అక్టోబర్ 28 ( న్యూస్): విశాఖ డైరీ తగ్గించిన ఆవుపాలు రేటుపెంచాలని, లీటరు ఆవు పాలు 50 రూపాయలకు, గేదె పాలు రేటు 100 రూపాయలకు పెంచాలని, ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి వనము సూర్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం ఏ. కోడూరు,కె.అగ్రహారం, సింగం దొర పాలెం, వారాడ, వి.సంతపాలెం, రామ్ యోగి అగ్రహారం, పాల రైతులతో సమావేశం జరిపి, 29న జరుగు మహాధర్నాన్ని ఉదయం 10 గంటలకు విశాఖ డైరీ వద్దకు రావాలని, రైతులను కోరారు, విశాఖ డైరీ అవినీతిపై సమగ్ర విచారణ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం దీనిపై వెంటనే స్పందించి



రైతులకు మేలు జరిగేటట్లు, పశువులు దానాలు అనుగుణంగా ఆవు పాలు రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు , అంతేకాకుండా కే. కోట పాడు మండల ప్రజా సంఘాల కన్వీనర్ యర్ర దేముడు గుల్లిపెల్లి మరియు గుండుపాలెం గ్రామంలో విశాఖ డైరీ మహాధర్నాన్ని జయప్రదం చేయాలని పాల రైతులకు గిట్టుబాటు ధర కల్పించి విశాఖ డైరీ, అవినీతిపై సమగ్ర విచారణ రాష్ట్ర ప్రభుత్వం జరిపించి 250 కోట్లు రైతులు షేరు ధనం దాని ద్వారా వచ్చిన వడ్డీ రైతుల ప్రయోజనాలు ఖర్చు పెట్టకుండా, డైరీ యాజమాన్యం సహకార వ్యవస్థను దెబ్బతీయడానికి తూట్లు పొడుస్తుందని రైతులందరూ కూడా రేపు జరగబోయే మహ ధర్నాను జయప్రదం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో పలువులు పాల రైతులు పాల్గొన్నారు.

# ప్రిన్స్‌పల్‌పై క్రిమినల్ చర్యలు నమోదు చెయ్యాలి

**ఎంపిపి గోము వెంకటలక్ష్మి**

రాజవొమ్మంగి మనం న్యూస్ : ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాలలో అక్రమంగా కళాశాల ఆవరణ లోనే ఒ అధ్యాపకుడి నివాసగృహంలో సంభందిత కళాశాల ప్రధానఅధ్యాపకురాలు (ప్రిన్స్‌పాల్) దాచిఉంచిన సంఘటనపై కేవలం శాఖాపరమైన చర్యలుతో ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయడం మాత్రమే కాదని. (బ్రిటిష్ పాలన లో పటేల్ పట్వారీ వ్యవస్థను తలపిస్తు ) 34 బస్తాల బియ్యాన్ని విద్యార్థినులుతో బానిసలులాగ సుమారు వంద మీటర్ల పైన దూరం వసతి గృహం నుండి అధ్యాపకుడి గృహం వరకు మరియు విద్యార్ధునులచే అక్కడే ఉన్న పిచ్చి మెక్కల ( తుప్పల ) లోకి తరలించేప్రయత్నం సేసి సంఘటనా పరిస్దితిలో విద్యార్ధులను ఓ రకమైన మానసిక ఆందోళనకు గురిచేసి వెట్టి చాకిరి చేయించి నందుకు గాను ఇటువంటి సంఘటనలు వునరావృతం కాకుండా ఉండాలంటే భాధ్యులపై కటిన చర్యలు తీసుకోవాలని రంపచోడవరం పిఓ అలాగే జిల్లా కలెక్టరు వారికి తెలియచెసామని ఎంపీపీ తెలియజేశారు.



# ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలి

### షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం చేయాలని ఐటీడీఏ పీవో కు వినతి పత్రం ఇచ్చిన ఆదివాసి జేఏసీ నాయకులు



దేవీపట్నం అక్టోబర్ 29 (మనం న్యూస్ ):ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని,జీఓ నెం.3 చట్టం చేయాలని,లేదా షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం తక్షణమే ప్రకటించాలని మొదలైన సమస్యలపై రంపచోడవరం ఐటీడీఏ పీఓ కట్టా సింహాచలం కు వినతి పత్రం అందజేశామని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ...అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,ఐటీడీఏ పీఓ కట్టా సింహాచలం కు (1) ఆదివాసి ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని,(2)జీఓ నెం.3 చట్టం చేయాలని లేదా షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం తక్షణమే ప్రకటించాలని (3) 2024 మెగా డీఎస్సీ లో ఏజెన్సీ ఉపాధ్యాయ పోస్టులపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చి రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలని (4) పీసా గ్రామ సభ ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని (5) దేవీ పట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు శాశ్వత భవనాలు మంజూరు చేయాలని (6) దేవీ పట్నం మండలంలోని చిన్నారి గండి గ్రామం వరకు మూడు పూట్ల వచ్చే విధంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని (7) కొండ పోడు పట్టాలు ఇచ్చిన వారికి భూములు రీ సర్వే చేసి అప్పగించాలని,దివ్యాంగులకు ఉచితంగా చేవి,కాళ్ళు మరియు ట్రై సైకిల్స్ మొదలైనవి పంపిణీ చేయాలని మొదలైన సమస్యల పై వినతి పత్రం అందజేశామని తెలిపారు.పై సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,ఆదివాసి జేఏసీ దేవీ పట్నం మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వర రావు మరియు ఆదివాసి నిరుద్యోగ పట్టా భద్రులు మొదలైన వారు హాజరయ్యారన్నారు.




# జగన్‌కి ఇప్పుడు మీడియా గుర్తొచ్చింది

**ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్**

విశాఖపట్నం అక్టోబర్ 28 మనం న్యూస్: విశాఖపట్నం సీతంపేట లో గల జనసేన పార్టీ నగర కార్యాలయంలో దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యుడు, జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి ఈ మధ్య కాలంలో మీడియాలో ఎక్కువగా కనిపిస్తున్నారు. అధికారంలో ఉన్నపుడు మీడియా ముందుకు రాలేదు అని మండి పడ్డారు. ఐదేళ్లు ఇంట్లో వున్నారు. రెడ్ బుక్ సంప్రదాయం వచ్చింది. విశాఖలో ఇల్లు కూల్చింది మెరే అని దయ్య బట్టా రు. ఇప్పుడు నీతి కబుర్లు చెబుతున్నారు. జగన్ ముందు ముద్దులు పెడతారు, తరువాత రొడ్డుపైకి తీసుకోస్తారు అని గుర్తు చేశారు. మాయ మాటలు ప్రజలు నమ్మరు. గుడ్ బుక్ ఎక్కడ వుంది. దొంగలు దౌర్జన్యాలు ప్రోత్సహిస్తావ్. నమ్ముకున్న వారు పుట్ట గతులు లేకుండా పోయారు. మోస పోయారు. తలుపులు తెరిస్తే పది మంది కూడా బయటకు వెళ్లి పోతారు. రాష్ట్రంలో ప్రజా రంజక పాలన. పోల వరం పూర్తి చేయ లేదు. మద్య పానం నిషేధం, రెండు లక్షల ఉద్యోగాలు అన్నావ్. నాలుగు నెలల్లో ప్రజా వ్యతిరేకత వచ్చింది అని జగన్ అనడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎక్సైజ్ శాఖ లో 20 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తో ఈ శాఖ ఉనికి కోల్పోయింది. ఇసుక ర్యాంప్ లు, మెటల్ మీద దోపిడీ చేసి

బతికే వారు. వైసిపి హయాంలో ఎక్సైజ్ శాఖ నిర్వీర్యం అయ్యేలా ప్రభుత్వం మద్యం షాపులు ఏర్పాటు చేశారు. కూటమి వచ్చాక ఎక్సైజ్ శాఖ పునరుద్ధరణ చేశారు. మిధున రెడ్డి మూడు కోట్లు వంతున ముడుపులు వసూలు చేశారు. అట్ట పెట్టలు కూడా కుం బకోణం చేశారు. మైన్స్ రెండు కోట్లు వసూలు చేశారు. రాజ్ రెడ్డి ద్వారా మిథున్ రెడ్డి లీలలు బయటకు వస్తాయి. ఈ కుంభకోణాలు మీద విచారణ చేయాలి అని సిఎం ను కోరారు. విశాఖ పర్యటనకు వచ్చే ఎక్సైజ్ శాఖ మంత్రి కి వినతి పత్రం అందజేస్తాను. ప్లాస్టిక్ నవ్వులతో ప్రజలను మోసం చేసిన జగన్ కు షర్మిల , తల్లి అన్న లెక్క లేదు. విజయ సాయి రెడ్డి నీ వాడుకుని వదిలేస్తారు అని తెలుసు. మాజీ ఎం.పీ. ఎం వీ వి , కాటరాజు ఇద్దరూ వెధవలు అని విమర్శించారు. జీ వీ ఎం సీ జోన్ 3ని జోన్ 2లోకి మారుస్తామనీ తెలిపారు. వన్ టౌన్ విక్టోరియా ఆస్పత్రి నీ కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తాం అని పేర్కొన్నారు.

# విద్య ప్రమాణాలు మెరుగుపరచటంకై స్కూల్ కాంప్లెక్స్‌లో శిక్షణ





పెదబయలు అక్టోబర్ 28మనం న్యూస్ : అల్లూరి జిల్లా పెదబయలు మండలం లో గల జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ నందు 23 గ్రామ పంచాయతీల ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారి ఎల్ పూర్ణయ్య మాట్లాడుతూ విద్య ప్రణాళికలపై తరగతిల వారిగా నాణ్యమైన విద్యను అందించుట కొరకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు, తరగతులు 30- వరకు శిక్షణ కార్యక్రమం ని నిర్వహిస్తున్నామని,ఈ శిక్షణ తరగతులకు ప్రతి ఒక్క ఉపాధ్యాయులు పాల్గొని విద్య ప్రణాళికలపై విద్యా ప్రణాళికలపై శిక్షణ తీసుకొని మెరుగైన విద్యను అందించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పుష్ప జోసెఫ్, సిఆర్పి జే సత్యనారాయణ భగవాన్ మత్యరాజు తదితర ఉపాధ్యాయుల సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో సబ్ కల్లెక్టర్ సౌర్యమాన్ పటేల్ పర్యటన



అనంతగిరి అక్టోబర్ 28 మనంన్యూస్ మండలంలో సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ పర్యాటించి నూతనంగా నిర్మాణం చేపట్టా నున్న హైవే రోడ్డు"భూ"సేకరణ కార్యక్రమాన్నిపరిశీలించారు.రోడ్డుకి ఇరువైపుల"భూ" యాజుమానులతో మాట్లాడుతూ భూములు నష్ట పోతున్న రైతులందరికి నష్ట పరిహారం వచ్చేలా రెవిన్యూ సిబ్బంది అంచనా వేసి పరిహారం అందెందుకు సహకరిస్తారని రోడ్డు అభివృద్ధి కార్యక్రమాలకు రైతులందరు రెవిన్యూ సిబ్బందికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహశిల్దార్ మాణిక్యం రీ సర్వే డిటి రామూర్తి మండల్ సర్వేర్ తేజస్వరరావు ఆర్ఐ శంకర్రావు విఆర్ఎలు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకే బాణసంచా దుకాణాలకు అనుమతి ఇవ్వాలి

**అనుమతి వున్న దుకాణాల్లోనే బాణసంచా విక్రయాలు జరగాలి**

**దీపావళి సందర్భంగా ఏ ఒక్క ఘటన జరగడానికి వీల్లేదు**

**రెవిన్యూ, పోలీసు, అగ్నిమాపక శాఖలు సంయుక్త తనిఖీ తర్వాత లైసెన్సు మంజూరు చేయాలి**

**విజయనగరం జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాలు**





విశాఖ ఉమ్మడి జిల్లాల బ్యూరో, విజయనగరం, అక్టోబరు 28 మనం న్యూస్: జిల్లాలో దీపావళి సందర్భంగా బాణసంచా విక్రయాలకోసం నిబంధనలు పాటించిన వారికే అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అధికారులను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా ఏ షాపు ఏర్పాటుకూ అనుమతులు మంజూరు చేయవద్దని స్పష్టంచేశారు. రెవిన్యూ, పోలీసు, అగ్నిమాపక శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీచేసి అన్ని నిబంధనలు పాటించినట్టు ధృవీకరించిన తర్వాత మాత్రమే దుకాణాల ఏర్పాటుకు తాత్కాలిక లైసెన్సులు మంజూరు చేయాలని చెప్పారు. బాణ సంచా పేలుడు వంటి ఘటనలు జరిగితే వాటి ఏర్పాటుకు ధృవీకరించిన అధికారులే బాధ్యత వహించవలసి వుంటుందన్నారు. షాపుల ఏర్పాటులో ఎలాంటి రాజీ వద్దని స్పష్టంచేశారు. అనుమతి లేకుండా జిల్లాలో ఎక్కడా బాణసంచా దుకాణాలు ఏర్పాటు కావడానికి వీల్లేదని కలెక్టర్ స్పష్టంచేశారు. జిల్లా కలెక్టర్ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా అధికారులతో నేరుగాను, ఆర్.డి.ఓ.లు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడారు. దీపావళి సందర్భంగా జిల్లాలో ఎక్కడా బాణ సంచా విక్రయాల వల్ల ప్రమాదాలు జరగడానికి వీల్లేదని చెప్పారు. విజయనగరంలో ఒకే చోట కాకుండా నగరంలో మూడు లేదా నాలుగు ప్రదేశాల్లో విక్రయాలకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆర్.డి.ఓ., డి.ఎస్.పి, జిల్లా ఫైర్ ఆఫీసర్లు సంయుక్తంగా పరిశీలన జరిపి బాణసంచా విక్రయాలకు ప్రదేశాలను ఎంపిక చేయాలన్నారు.

జిల్లాలో ఈ నెలాఖరు వరకు గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్‌ను కొనసాగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో పారిశుధ్యం సరిగా నిర్వహించడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని మండలస్థాయి ప్రత్యేక అధికారులు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. మండల బృందాలతో మాట్లాడి నిరంతరం పారిశుధ్య పనులు కొనసాగేలా చర్యలు చేపట్టాలన్నారు.

**వినతులను వేగవంతంగా పరిష్కరించాలి**

ప్రజా వినతులను వేగవంతంగా, అర్జీదారుల సంతృప్తి మేరకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, డి.ఆర్.ఓ. శ్రీనివాసమూర్తితో కలసి వినతులను స్వీకరించారు. వినతులను ఆయా శాఖల జిల్లా అధికారులకు పంపించి పరిష్కరించాలని ఆదేశించారు. మండల స్థాయిలో పరిష్కరించాల్సిన వినతులపై ఆయా మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలతో నేరుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఆయా వినతిని పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు. వినతుల పరిష్కార వేదికలో మొత్తం 220 వినతులు అందాయి. ఇందులో రెవిన్యూ శాఖకు సంబంధించినవి 161, డి.ఆర్.డి.ఏ.కు 12, జిల్లాపంచాయతీ అధికారికి 12, గ్రామవార్డు సచివాలయ శాఖకు 09, నగరపాలక సంస్థకు 7, విద్యా శాఖకు 5, వైద్య ఆరోగ్యశాఖకు 04, డి.సి.హెచ్.ఎస్. 03, ఇ.పి.డి.సి.ఎల్.కు 3 వంతున వినతులు అందాయి.

# తాగునీటి సరఫరాలో నిత్యం నాణ్యతా పరీక్షలు నిర్వహించండి

**జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్.**





విశాఖపట్నం, అక్టోబర్ 28 మనం న్యూస్: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ నగర ప్రజలకు నిత్యం సరఫరా చేస్తున్న తాగునీటిలో కలుషితం లేకుండా నిత్యం నాణ్యతా పరీక్షలు అన్ని నీటి పంప్ హౌస్ లలో నిర్వహించాలని, శుద్ధిచేసిన తాగునీటిని ప్రజలకు అందించాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి.శివ ప్రసాద్ రాజు, నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కెవిఎన్ రవితో కలిసి బర్మా కాలనీ లోగల బ్లాక్ 18 నీటి సరఫరా పంప్ హౌస్ ను పరిశీలించారు.

ఈ పరిశీలనలో బర్మా కాలనీ పంప్ హౌస్ వద్ద సరఫరా జరుగుతున్న నీటి నాణ్యతను పరిశీలించారు. ఈ పంప్ హౌస్ ద్వారా సరఫరా జరుగుచున్న తాగునీటిలో రోజుకు ఎన్ని శాంపిల్స్ పరీక్షిస్తున్నారని కమిషనర్ ఆరా తీయగా పర్యవేక్షక ఇంజనీర్ స్పందిస్తూ బర్మా కాలనీ బ్లాక్ 18 పంప్ హౌస్ 2270 కిలోలీటర్ల సంపు కలిగి ఉన్నదని, 18,182 నీటి సర్వీస్ కనెక్షన్ల ద్వారా ఈ ప్రాంతంలో ఒక లక్ష మంది ప్రజలకు రోజుకు 10 %మీణ% తాగునీటిని మధ్యాహ్నం రెండు గంటల నుండి ఆరు గంటల వరకు సరఫరా చేయడం జరుగుచున్నదని, రోజుకి 18 నీటి శాంపిల్స్ను పరీక్షించడం జరుగుతుందని కమిషనర్ కు వివరించారు. అనంతరం సమీపంలోనున్న ఒక ఇంటి వద్ద వ్యక్తిగత నీటి కొళాయిలో వస్తున్న నీటిని కమిషనర్ స్వయంగా పరిశీలించారు. ఆ పరీక్షల్లో నీటి నాణ్యత 2 పిపిఎం ఈసీ 320గా నమోదయిందని రీజనల్ పబ్లిక్ హెల్త్ లేబరేటరీ సీనియర్ ఎనలిస్ట్ శివరామకృష్ణ కమిషనర్ కు వివరిస్తూ సరఫరా జరుగుతున్న నీరు నాణ్యత కలిగి ఉన్నదని ఎటువంటి కలుషితం లేదని కమిషనర్ కు తెలిపారు.

ఈ పరిశీలన అనంతరం కమిషనర్ మాట్లాడుతూ మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రజలకు అందించవలసిన తాగునీటిలో ఎటువంటి కలుషితం లేకుండా నిత్యం సుమారు 2500 క్లోరిన్ పరీక్షలు వ్యక్తిగత కొళాయిలు, పబ్లిక్ కుళాయిలు, రిజర్వాయర్లు, పంప్ హౌస్ ల వద్ద నీటి సరఫరా విభాగం మరియు ఏజెన్సీల ద్వారా జరుపుతూ రోజుకు 300 %మీణ% తాగునీటిని ప్రజలకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఇకపై నగరంలో గల ఏ ప్రాంతంలోనైనా తాగునీటి పరీక్షలను నిర్వహించేందుకు మొబైల్ టెస్ట్ వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రతిపాదనలు చేయడమైనదని అన్నారు. తద్వారా నీటి కలుషితలను వెంటనే గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. కాలువల వద్ద కలిసే 398 నీటి పైప్ లైన్లను గుర్తించి అందులో 375 పైపులైన్లను వేరే చోటికి మార్పు చేయడం జరిగిందని మిగిలిన 23 మార్పు చేయాల్సి ఉందని అన్నారు. అలాగే పైప్ లైన్ లీకులను సుమారుగా రోజుకు 25 నుండి 30 వరకు గుర్తించగా వాటిని వెంటనే అరికట్టడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. అలాగే భూగర్భ మురుగునీటి కాలువల మాన్ హొల్ పొంగిపొరలి కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రతా చర్యలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. నగర ప్రజలు డయేరియా వ్యాధి బారిన పడకుండా నీటి కలుషితాలను అరికడుతూ జీవీఎంసీ నిత్యం శుద్ధి చేసిన నీటిని ప్రజలకు అందించడం జరుగుచున్నదని , ఒక నిరంతర ప్రక్రియగా జీవీఎంసీ నీటి సరఫరా విభాగం ప్రజలకు అందించవలసిన నీటి సరఫరాలో ప్రత్యేక జాగ్రత్తలు చేపడుతుందని,అలాగే వ్యక్తిగత కుళాయి కనెక్షన్లు కలిగిన నివాసితులు ఇంటిలో అంతర్గత పైప్ లైన్ కనెక్షన్లలో గల నీటిని కలుషితం కాకుండా, అనారోగ్యానికి గురికాకుండా ఆరోగ్యపరమైన రక్షణ చర్యలు, జాగ్రత్తలు చేపడుతూ జీవీఎంసీ కి సహకరించాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్ మురళీకృష్ణ, బివిఎస్ కెమికల్స్ ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా రక్షణకై ప్రాణ త్యాగం చేసిన పోలీస్ అమర వీరులకు ఘన నివాళి

**చింతూరులో రక్తదానం, క్రీడా పోటీలతో వారోత్సవాల నిర్వహణ**



చింతూరు మనం న్యూస్ అక్టోబర్ 28: చింతూరు పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని చింతూరు పోలీస్ స్టేషన్లో సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా ప్రారంభించారు. రక్తదాన శిబిరంతో పాటు వైద్య శిబిరం, కళాశాల విద్యార్థులకు ఆటల పోటీలు కూడా నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో సీఆర్పీఎఫ్ జవాన్లు, సివిల్ పోలీసులు, ప్రజలు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. మొత్తం 25 మంది రక్తదానం చేసి, సమాజ సేవలో భాగస్వాములయ్యారు. చింతూరు ఏఎస్పీ, చింతూరు ఎస్సై, మోతుగూడెం ఎస్సై, సీఆర్పీఎఫ్ సహాయక కమాండెంట్లు కూడా రక్తదానం చేశారు. విద్యార్థుల కోసం వాలీబాల్, ఖోఖో, వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ పంకజ్ మీనా మాట్లాడుతూ, ప్రజల రక్షణ, ధన, మాన రక్షణ కోసం పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వర్తిస్తున్నారని చెప్పారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, దేశ రక్షణకోసం అమరులైన పోలీస్ వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ సహాయ కమాండెంట్ దివాకర్, చింతూరు సీఐ దుర్గాప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రత్నమాణిక్యం, తహసీల్దార్ చిరంజీవి, ఎస్సై పేరూరి రమేష్, మోతుగూడెం ఎ ఎస్ఐ. శివ నారాయణ, సీహెచ్సీ పర్యవేక్షణాధికారి టీవీ కోటిరెడ్డి, సీఆర్పీఎఫ్ జవాన్లు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

